ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి 'మండిపల్లి'

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో ఈనెల 14,15,16 తేదీల్లో భారీ వర్షాలు పడుతున్న సందర్భంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ వ్యవస్థ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం, జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అతి భారీ వర్షాలు పడే ప్రాంతాలలో ప్రజలకు ముందస్తుగా సమాచారం ఇచ్చి వారిని అప్రమత్తం చేయాలన్నారు. ప్రజల మొబైల్ ఫోన్‌లకు భారీ వర్షాలపై మెసేజ్ లు పంపి అలర్ట్ చేయాలన్నారు. వర్షాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వరద ప్రవాహాల సమాచారాన్ని ఎప్పటికప్పుడూ సేకరిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగే అవకాశం ఉన్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడూ సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి అధికారి కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని మంత్రి తెలిపారు.

నష్టాల ఊబిలో 'బంతి' రైతులు

నాడు కిలో రూ.100.. నేడు రూ.10 - గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్

ప్రజాశక్తి - రామసముద్రం

గతంలో కిలో బంతి పూలు రకాలు ఏకంగా రూ.100 పలకడంతో రైతు కళ్ళల్లో ఆశలు చిగురించాయి. అప్పుల ఊబిలో నుండి గట్టెక్కినట్లే అనుకుంటున్న తరుణంలో మూలిగే నక్కపై తాటికాయ పడినట్టు కిలో బంతిపూలు ధరలు అమాంతంగా రూ.10కు పడిపోవడంతో పెట్టుబడులు వచ్చే పరిస్థితిలేదని ఆందోళన చెందుతున్నారు. మండలంలో చెంబకూరు, కాప్పల్లి, పెద్దకురప్పల్లి, ఎలకపల్లి, కమ్మవారిపల్లి, నారిగానిపల్లి, రామస ముద్రం, చొక్కాండ్లపల్లి, ఊలపాడు,మాలేనత్తం, మూగవాడి, కుదురు చీమనపల్లి, అరికెల, కురిజల, ఎలువనెల్లూరు, ఆర్.నడింపల్లి, మినికి, రాగిమా కులపల్లి పంచాయతిలలో రైతులు బంతిపూలు సాగు చేశారు. రైతు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధరలు లేక పూల రైతులు విలవిలా డుతు న్నారు. పెట్టుబడులకు, కూలీలకు వేలకువేలు ఖర్చు చేస్తుంటే కనీసం పెట్టు బడులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. కొందరు రైతులకు, పూల తోటలు కొన్న వ్యాపారస్తులకు కనీసం రవాణా ఖర్చులు కూడా రాకపో వడంతో పూలను తోటల్లోనే వదిలేసే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం పూల రైతుల పరిస్థితి దయ నీయంగా మారింది. ఇది రామసముద్రం మండలం లోని పూలు సాగు చేస్తున్న రైతుల పరిస్థితి. మండలంలోని రైతన్నలు బిగ్ బాల్, శ్రీలక్ష్మి, బిగ్ బాల్ ప్లస్, జర్మన్, హాస్టల్,

పూల మండీలో బంతి పూలు

సాగులో ఉన్న బంతిపూలతోట

శిల్వర్, గులాబీ, చాందిని, రూబిస్టార్ టైగర్, తది తర పంటలను సాగు చేస్తున్నారు. పూల సాగుకు ఎకరాకు రూ.50 వేలు పెట్టుబడి అవసరం. విత్తనాలు కిలో రూ.3 వేలు, అవుతుంది. కొందరు రైతులు నర్సరీలు నుండి ఒక్కో పూల మొక్క మూడు రూపాయలు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. నేల ఉబ్బిడి, వాతావరణం అనుకూలిస్తే దాదాపు రెండు నెలలు పూలు పూస్తాయి. పెళ్లిళ్ల సమయంలో కిలో పూలు రూ.30 నుంచి 40 వరకు వ్యాపారస్తులు కొనే వారు. రైతుకు గిట్టు బాటు ధరలు అందేవి. ప్రస్తుతం కిలో పూలు రూ.7 పలుకుతోంది. కనీసం కూలీల ఖర్చులకు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెళ్లిళ్లు, పూజలు కొన్ని ప్రత్యేక సందర్భాలలో పూలకు మంచి గిరాకీ ఉంటుంది. కానీ పూలను కోయించేందుకు రోజుకు ఒక్కొక్కరికీ రూ.250 రూపాయలు కూలీ ఇవాల్సి ఉంది. ఉదయం 7 నుండి 11 గంటల వరకు, మధ్యాహ్నం12 నుంచి 3 గంటలవరకు సాయంత్రం 3 నుండి 6 గంటలవరకు రోజుకు మూడు దశల్లో పూలు కోయిస్తున్నారు. సుదూర ప్రాంతాలకు తరలించడానికి కనీసం రవాణా ఖర్చులు రాకపోవడంతో మదనపల్లి, చింతామణి, బెంగళూరు మార్కెట్లకు తరలిస్తున్నారు. మరికొందరు రైతులు పూలను తోట ల్లోనే వదిలేస్తున్నారు. ప్రభుత్వం బంతి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లె

అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి మండల సమావేశ భవనంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ మండలం గతంలో అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనకబడి ఉందని ఇక్కడున్న అధికారులు ప్రజాప్రతిని ప్రతి ఒక్కరూ సమన్వయంతో రాజకీయాలకతీతంగా పనిచేయాలన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం ఏర్పడినప్పటికీ ఇక్కడ మౌలిక వసతులు సరిగా లేవని త్వరలో ప్రతి కార్యాలయానికి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు. జిల్లాలో అధిక వర్షాభావ పరిస్థితులు ఉండడంతో రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారించేందుకు నూతన బోర్లు వేసి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఇకనుంచి కొత్తగా మంజూరయ్యే ఇళ్లకు ప్రభుత్వం రూ.4 వేలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేస్తామని చెప్పారు. ఈ స్కీం గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు మంత్రివర్యులు సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఎవరు చేయని విధంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కల్లులా భావించి ముందుకు వెళుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో రూ.14.5 కోట్లతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

శ్రీకారం చుట్టామన్నారు. పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వం తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. రాబోయే దీపావళికి గతంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు మూడు సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తామన్నారు. మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గతంలో రాజధాని ఏదో ప్రజలకు అర్థం కాని పరిస్థితి ఉండేదని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి రాజధానిగా ముఖ్యమంత్రి అమరావతి అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాయలసీమ ప్రాంతాన్ని రతనాలసీమగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, తహాశీల్దార్ లక్ష్మీ ప్రసన్న, ఎంపిడిఒ రెడ్డయ్య, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ముసురు!

రైల్వేకోడూరులో 94.6 మి.మీ 10 మండలాల్లో సున్నా వర్షపాతం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో ముసురు వాతావరణం నెలకొంది. సోమవారం తెలవారు జామున సన్నటి జల్లులు మొదలుకుని సాయంత్రం వరకు మోస్తరు వర్షానికి పరిమి తమైంది. అన్నమయ్య జిల్లాలోని రైల్వేకోడూరులో 94.6 మిల్లీమీటర్ల వర్షపాతం, పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు, నందలూరు మండలాల్లో 55 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం మినహా మిగిలిన మండలాల్లో మోస్తరు జల్లుల ప్రభావం కనిపించింది. కడప జిల్లాలో సిద్ధవటం మండలంలో 29.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం మినహా మిగిలిన 35 మండలాల్లో మోస్తరు వర్షపాతం నమోదైంది. కమలాపురం, జమ్మలమడుగు డివిజన్ల పరిధిలోని పది మండలాల్లో ఆకాశం మేఘావృతం కావడం మినహా ఎటువంటి ప్రభావం కనిపించ లేదు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనద్రోణి ప్రభావం తొలి రోజు ఎటువంటి ప్రభావమూ చూపించలేదు. ప్రభుత్వ విపత్తుల నిర్వహణశాఖా భారీ నుంచి అతిభారీ తుపాన్ వచ్చే ప్రమాదం ఉందనే వాతావరణం నేపథ్యంలో కలెక్టరేట్ డివిజన్ల వారీగా కంట్రోల్ రూములను ఏర్పాటు చేసి ఫోన్ నెంబర్లు ఇచ్చి పర్యవేక్షిస్తోంది.

సమావేశంలో మాట్లాడుతున్న రాఘువేంద్ర

ఫ్రీహోల్డ్ భూముల పరిశీలన పూర్తి చేయాలి

- హెచ్‌ఎన్‌ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘువేంద్ర

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలన రికార్డులు వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన వచ్చే వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హెచ్‌ఎన్‌ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘువేంద్ర ఆదేశించారు. సోమవారం తహాశీల్దార్ కార్యాలయంలో ఫ్రీహోల్డ్ భూముల వెరిఫికేషన్ ప్రక్రియపై సమీక్ష చేశారు. ఇప్పటి వరకు 100 శాతం క్షేత్రస్థాయిలో భూముల పరిశీలన పూర్తయిందని 80 శాతం రికార్డుల వెరిఫికేషన్ జరిగిందని మిగిలిన వర్క్ కూడా త్వరగా పూర్తి చేయాలని వీఆర్వోలు, సర్వేయర్లను ఆదేశించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన వచ్చే వర్షాలు మూడు రోజుల పాటు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడ ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఉపేందర్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఏ సమయానికి ఏమి జరిగినా వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమాలలో తాహాశీల్దార్ హరి కుమార్, ఇఒపిఆర్‌డి దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

ముందస్తు చర్యలు చేపట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఎక్కడ కూడా ఒక్క ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకొని మానవ పశు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అన్ని విధాల సంసిద్ధంగా ఉండాలన్నారు. మండల డివిజన్ జిల్లా స్థాయిలలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి, 24/7 ప్రకారం సిబ్బంది విధుల్లో ఉండాలన్నారు. 15, 16వ తేదీలలో (రాబోయే)రెండు రోజులు అత్యధికంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ సూచనలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎప్పటికప్పుడూ సమాచారం అందించి అప్రమత్తం చేయాలని సూచించారు. ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ అధికారులందరూ వారి పరిధిలోని వాగులు, వంకలు, కాలువలు, నదులు, ఉపనదుల గట్టులను పరిశీలించి, ఎక్కడైనా బలహీనమైన గట్టులు ఉంటే గుర్తించి అవి తెగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా వర్షపు నీరు రోడ్డుపై నుంచి, బ్రిడ్జిల పైనుంచి ప్రవహిస్తున్నప్పుడు ప్రవాహంలోకి దిగి దాటకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. నీటిపారుదల శాఖకు చెందిన ఎఇలు, పిఆర్ అధికారులు, విఆర్ఒ, విఆర్ఎలతో కలిసి ప్రతి కాలువ, చెరువు గట్లను పరిశీలించాలన్నారు. బలమైన ఈదురు గాలులు, వర్షాల వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించడానికి బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లా మండల స్థాయిలో రాపిడ్ రెస్పాన్స్ వైద్య బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొనేలా తగిన ప్రణాళికలతో సమన్వయంగా ముందుకు వెళ్లేందుకు కృషి చేయాలన్నారు. కలెక్టరేట్‌లో 08561-293006 నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ఇసుకాసురులు

- చెయ్యేరు నది నుంచి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
- రాత్రి వేళల్లో రెచ్చిపోతున్న మాఫియా
- దోపిడీకి అడ్డుకట్టపడేనా..?
- జిల్లా అధికారుల ఆదేశాలు బేఖాతర్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

గత ప్రభుత్వంలో ఇసుక విధానంలోని లోపాలను సరిచేస్తూ కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. అయితే ఆలోచన గొప్పదే అయినా ప్రణాళిక అమలులో లోపభూయిష్టంగా ఉండడంతో పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఇసుక దొరకడం గగనమవుతోంది. పేరుకే ఉచితమైనా అందుబాటులో ఉండడం లేదు. దీన్ని ఆసరాగా తీసుకున్న కొందరు పెద్దలు ఇసుక అక్రమ రవాణాకు తెరలేపారు. రాత్రి వేళల్లో ట్రాక్టర్లు, లారీలు, టిప్పర్లల్లో రవాణా చేస్తూ రేచ్చిపోతున్నారు. ప్రధానంగా మండలంలో చెయ్యేరులో జెసిబి సాయంతో వందలాది ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అధికారులు మాత్రం పట్టీ పట్టనట్లుగా వ్యవహరించడం శోచనీయం. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు సైతం బేఖాతర్ చేస్తున్నారు.

మండల పరిధిలోని గుండ్లూరు శివాలయం వద్దనున్న చెయ్యేరులో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. రాత్రి వేళల్లో ట్రాక్టర్లు, టిప్పర్లతో యథేచ్ఛగా ఇసుకను తోడుకుంటూ లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. గత ప్రభుత్వం కన్నా కూటమి ప్రభుత్వంలో ఇసుకకు భారీ డిమాండ్ ఉండడంతో కొందరు ఇసుకాసురులు రాజకీయ, అధికార బలంతో పగలు, రాత్రి అని తేడా లేకుండా విచ్చలవిడిగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. పట్టపగలే అక్రమ రవాణా

రాత్రి వేళల్లో చెయ్యేరు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్

జరుగుతున్నా అధికారులు కళ్ళు మూసుకుని చోద్యం చూస్తున్నట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం సైతం రోజూ ఒక ట్రాక్టర్‌ను పట్టుకొని లెక్కలు చూపిస్తూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప పూర్తిస్థాయిలో అక్రమ రవాణాను అడ్డుకోలేకపోతున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేవలం చెయ్యేరులోనే కాక పులపుత్తూరు, టంగుటూరు, మందరం నుంచి కూడా పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. అక్రమార్కులు ముందుగానే ఇసుక కౌంటర్‌లో బుక్ చేసుకోవడం, వారి పేరు మీదనే కాక ఇతరుల పేరు మీద కూడా బుకింగ్ చేసుకుని యథేచ్ఛగా కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో సామాన్యులకు, నిజమైన వినియోగదారుడికి ఇసుక ఓ బ్రహ్మ పదార్థంలా తయారైంది. ఇదే అదనుగా కొంత రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులు రాత్రి వేళల్లో ఏటి మీద పడి విచ్చలవిడిగా తోడేస్తున్నారు. ఒక ట్రాక్టర్ ధర రూ 6 వేలు నుంచి 8 రూ వేలు వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ౹ కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తూ రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుకను తోడేస్తున్నారు. దీంతో సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటేనే తలకు మించిన భారంలా మారింది. గత ప్రభుత్వంలో రూ 3 వేలు నుంచి 4 రూ వేలు లోపు లభించే ఇసుక ప్రస్తుతం రూ 6 నుంచి రూ 8 వేలు పలుకుతోంది. ఉన్నతాధికారులు ఇసుక దందాను ఆపకపోతే పేదవారు సొంతింటి కలకు దూరమై కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకతకు దారి తీసే అవకాశం కూడా లేకపోలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకొని, విధానపరమైన లోపాలను సరి చేసుకుని పేదలకు చౌకగా ఇసుకను అందించేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి హర్షణీయం

- వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు

సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎఒకు వినతిపత్రాన్ని అందజేస్తున్న పులి శ్రీనివాసులు

ప్రజాశక్తి-మదనపల్లి

శ్రీఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించడాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని 50 లక్షల వాల్మీకులు స్వాగతిస్తున్నారని వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి జయంతిని అక్టోబర్ 17న స్థానిక నీరుగట్టివారిపల్లిలో అట్టహాసంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బంధు మిత్రులతో పాటు ప్రతి ఒక్కరూ పాల్గొని వాల్మీకి మహర్షి ఆశీర్వాదాలు పొందాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీ వాల్మీకి మహర్షి జయంతిని అధికార పండుగగా నిర్వహించాలన్న నిర్ణయంతో వాల్మీకుల పైన ప్రేమను తెలియజేశారని పేర్కొన్నారు. 68 సంవత్సరాలుగా వాల్మీకులు కోల్పోయిన ఎస్‌టి రిజర్వేషన్ పునరుద్ధరించి వాల్మీకులకు ఇచ్చిన హామీని నెరవేర్చి వాల్మీకుల ఆరాధ్య దైవంగా నిలవాలని తెలియజేశారు. వాల్మీకి జయంతిని ప్రభుత్వ పండుగగా నిర్ణయం తీసుకున్నట్లే ఎస్‌టి జాబితాలో వాల్మీకులను చేర్చేలా చర్యలు చేపట్టాని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సద్దల జయసింహ, తంబళ్లపల్లి ఇన్‌ఛార్జి నాగ తాత నరసింహులు, మదనపల్లి టౌన్ అధ్యక్షుడు వలసల మంజునాథ్, మదనపల్లి యూత్ ప్రెసిడెంట్ ముఖండ్ల జగన్నాథం ,మదనపల్లి మహిళా గౌరవ అధ్యక్షురాలు బొంత శ్యామలమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి

నిమ్మనపల్లె : వాల్మీకి మహర్షి జయంతిని కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం సంతోషంగా ఉందని, వాల్మీకి జయంతి దినోత్సవాన్ని ప్రభుత్వ సెలవు దినముగాను ప్రకటించాలని వాల్మీకి బోయ సాధికార సమితి కన్వీనర్ కె.లక్ష్మన్న అన్నారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహర్షి వాల్మీకి ఘనతను గుర్తించి వాల్మీకుల మనోభావాలను స్వాగతిస్తూ అక్టోబర్ 17వ తేదీన వాల్మీకి జయంతి దినోత్సవాన్ని అన్ని జిల్లాలలో అధికారికంగా రాష్ట్ర పండుగగా జరుపుకోవాలని ఉత్తర్వులు జారీ చేయడం వాల్మీకులు గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకి కుటుంబ సభ్యులందరూ వాల్మీకి జయంతిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో అక్టోబర్ 17వ తేదీని ప్రభుత్వ సెలవు దినంగాను ప్రకటించాలని వాల్మీకి సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పుర్రా వెంకటరమణ, టిడిపి నాయకులు కె.చంద్రాయుడు, సహదేవ, పవన్ కృష్ణ, వాల్మీకి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి జీవం పోసుకుంటున్న ఉల్వపంట

ఉలవ పంటకు ప్రాణం పోసిన వర్షం

ప్రజాశక్తి - వీరబల్లి

మండలంలో ఆదివారం రాత్రి తేలికపాటి వర్షం కురిసింది. ఈ వర్షానికి మండలంలో వర్షాధార పంటగా వేసుకున్న ఉలవ పంటలు ప్రాణం పోసుకున్నాయి. కొద్ది రోజులుగా సరైన వర్షాలు లేకపోవడంతో ఉలవ మొక్కలు బతికించు కోవడానికి వర్షం కోసం రైతులు ఎదురుచూశారు. అక్కడక్కడ మిరప, టమోటా నాటిన రైతులు వర్షం లేకపోవడంతో వాటిని బతికించు కోవడానికి పడరాని పాట్లు పడ్డారు. కొన్ని ప్రాంతాల్లో చదును చేసి గతంలో కురిసిన వర్షానికి ఉలవలు భూమిలో చల్లినారు. వర్షాభావం వల్ల ఉలవ మొక్కలు బయటికి రాలేదు. మూడు రోజులు కురిసే వర్షానికి ఉలవ మొక్కలు బయటకు వస్తాయని రైతు ముఖంలో సంతోషం కనిపిస్తుంది. ఈ ప్రాంతంలో వర్షం తక్కువగా ఉందని కొంతమంది రైతుల్లో సంతోషం లేదు. ఏది ఏమైనా ఈ వర్షం ప్రత్యామ్నాయ పండుగ చేసుకునే ఉలవ పంటకు మేలు జరుగుతుందని ఆశిస్తున్నారు. ఈ వర్షం మూడు, నాలుగు రోజులపాటు భారీగా కురిస్తే చెరువులు బావులు కుంటలులోకి నీళ్లు వచ్చి భూగర్భ జలం పెరుగుతుంది అంటున్నారు. వర్షం పడకపోతే తాగడానికి కూడా నీళ్లు దొరకవని పలువురు వాపోయారు.

లిక్కర్‌పై ఉన్న శ్రద్ధ నిత్యావసర ధరలపై లేదు

- మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

ప్రజాశక్తి - రైల్వేకోడూరు

కూటమి ప్రభుత్వానికి లిక్కర్‌పై ఉన్న శ్రద్ధ నిత్యావసర సరుకులపై లేదని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో కలిసి మాట్లాడుతూ మాయమాటలతో అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైనదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం టెండర్ల ద్వారా తన సొంత ఖజానా నింపుకోవాలనుకుంటున్న శ్రద్ధ ప్రజల మీద ఏ మాత్రం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ అమలు చేయకపోగా డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో భాగంగా విజయవాడ వరదలు, వెను వెంటనే లడ్డు కల్తీ, ఇవేవీ ఫలించకపోగా, తాజాగా మద్యం పాలసీలో భాగంగా మొదటగా ఈ నెల తొమ్మిదో తేదీ వరకు గడువు ఇచ్చి ఆశించిన స్థాయిలో లాభాలు రాకపోవడంతో మరల మూడు రోజులు గడువు పెంచి అధికారులు భయభ్రాంతులకు గురిచేశారన్నారు. తన ఖజానాన్ని నింపుకొని నేడు ఎవరు ఎక్కువ కమిషన్ ఇస్తే వారికి టెండర్లు వచ్చేటట్లు నిర్వహించుకున్నారని పేర్కొన్నారు. మద్యాన్ని దూరం చేయాలని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కోరుకుంటే చంద్రబాబు మాత్రం ఏరులై పారాలని చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి రాజేశ్వరమ్మ, ఎంపిటిసి బండారు మల్లి ఖార్జున, వైసిపి నాయకులు ఎడిక మహేష్, రాజారెడ్డి, డమ్ము రఘు, దామర్ల సిద్ధయ్య, గుండాల రవి, శిగమాల కన్నా, సుధా, సిహెచ్ రమేష్, మందల నాగేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు



లోకేష్‌కు చెక్కును అందజేస్తున్న విజయభాస్కర్ చౌదరి

సిఎం సహాయనిధికి రూ.19 లక్షలు సాయం

ప్రజాశక్తి-మదనపల్లి

మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలోని అధ్యాపకులు, యాజమాన్యం కలిసి రూ.19 లక్షలను విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్య మంత్రి సహాయనిధికి అంధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి తాడే పల్లిలోని క్యాంపు ఆఫీస్‌లో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు చెక్కును అందజే శారన్నారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు తమవంతు సహాయంగా వరద బాధితుల సహాయార్థం అందిచినట్లు భాస్కర్ చౌదరి పేర్కొన్నారు.

బి.కొత్తకోట ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా మహమ్మద్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ అన్సారిని ఇన్‌ఛార్జి తహశీల్దారుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ శ్రీధర్ రావు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మహమ్మద్ అన్సారీకి పూర్తిస్థాయి తహశీల్దారుగా బాధ్యతలు కల్పిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులు, భూ సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి శ్రేయస్సు కోసం పని చేస్తామని స్పష్టం చేశారు. పూర్తిస్థాయి తహశీల్దార్ నియామకం జరిగే వరకు బాధ్యతాయుతంగా పనిచేస్తానని తెలిపారు.

వైభవంగా శ్రీచౌడేశ్వరిదేవి ఊరేగింపు

ప్రజాశక్తి- కలకడ

శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని దేవళంపేట్‌లో వెలిసిన శ్రీకామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయానికి అనుసంధానంగా ఉన్న శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఉత్సవాలలో భాగంగా రెండవ ఎడాది మండలంలోని తొగట వీర క్షత్రియులు అమ్మవారిని సింహ వాహనంపై అలంకరించి దేవళంపేట, కలకడ పురవీధులలో ఊరేగింపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఊరేగింపులో పెళ్లి కానీ యువకుల చేత జ్యోతులు తయారు చేయించి పురవీధులలో ఊరేగించడం భక్తులను ఆకట్టుకుంది. ఊరేగింపులో మేళతాళాలు, బళ్లారి డబ్బులు, చిన్నారుల నాట్యాల మధ్య అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

విద్యుత్ సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో తీవ్రమైన గాలులు భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున రాజంపేట డివిజన్ కార్యాలయంలో విద్యుత్ శాఖ వారు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారని ఆ శాఖ ఇఇ ఎన్.రాజశేఖర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు సమస్యలపై ప్రజలు 7382669890లో కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలన్నారు. కంట్రోల్ రూమ్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె, కురబలకోట, బి.కొత్తకోట మండలాలలో సోమవారం జరిగిన వేర్వేరు మూడు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. బాధితుల కథనం మేరకు.. కడప జిల్లా చెన్నూరు మండలం నరసారెడ్డిపల్లికి చెందిన శివకాశిరెడ్డి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. దసరా సెలవులకు ఇంటికి వచ్చి తిరిగి డ్యూటీలో చేరేందుకు ద్విచక్ర వాహనంలో బయల్దేరాడు. మార్గమధ్యంలోని కురబలకోట మండలం, చేనేత నగర్ వద్ద కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని మొలకలచెరువు మండలం, మద్దినాయునిపల్లి పంచాయతీ, ఎర్రంరెడ్డిగారిపల్లికి చెందిన రామచంద్ర, శ్రీనివాసులురెడ్డి తండ్రీ కుమారులు. ఇద్దరూ బైకులో బి.కొత్తకోటకు వెళ్లారు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా, మార్గ మధ్యంలోని నాయునిబావి వద్ద, పాడి ఆవులు అడ్డు రావడంతో బైకు అదుపు పడి తీవ్రంగా గాయపడ్డారు. కర్ణాటక రాష్ట్రం, కోలార్ జిల్లా కెజిఎఫ్‌కు చెందిన పవన్ ద్విచక్ర వాహనంలో హార్సిలీహిల్స్ కు వెళ్లాడు. స్నేహితులతో హిల్స్ అందాలను తిలకించి తిరుగు ప్రయాణమై స్వగ్రామానికి వెళుతుండగా హిల్స్ ఘాటుపై కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదాల్లో గాయపడిన బాధితులను మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మహారాజశ్రీ రాజంపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో

O.S.No. 50/2023

సింగంశెట్టి ఉమామహేశ్వరి W/O కృష్ణకుమార్, D.No: 8/177-M, గొల్లపల్లి రోడ్డు, మన్నూరు (V)&(P), రాజంపేట టౌన్ మరియు మండలం, అన్నమయ్య జిల్లా.

...వాది

V/s

కలిశెట్టి నాగార్జున S/o బాబు, రామ్ నగర్, సాయిబాబా గుడి వెనుక, రాజంపేట టౌన్ మరియు మండలం, అన్నమయ్య జిల్లా.

...ప్రతివాది

ప్రతివాదికి సమను

పై తెలిపిన వాది ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం, పై కోర్టులో మీమీద దావా దాఖలు చేసియున్నారు. సదరు కేసు పై తెలిపిన కోర్టులో 01-11-2024 న వాయిదా ఉన్నది. కావున మీరు పై తేదీన ఉదయం 10:30 గంటలకు సదరు కోర్టులో స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై జవాబు దాఖలు చేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పరోక్షమందు సదరు కేసు తీర్మానించబడును.

//By order of the Court//

కె.వెంకటసుబ్బయ్య,
న్యాయవాది,
రాజంపేట.

IN THE COURT OF THE HON'BLE Prl. JUNIOR CIVIL JUDGE AT RAYACHOTY

O.S.No. 372/2023

1. షేక్ అన్వర్ బాషా, S/o షేక్ మునాఫ్, ముస్లిం వయస్సు 54సం॥లు, డోర్‌నెం.8/766-1, వకులపేట, కడప.
2. షేక్ వహీద బేగం, D/o షేక్ మునాఫ్, 52సం॥లు, డోర్‌నెం.11/131, కాగితాలపెంట,కడప.
3. షేక్ నాజిరుల్లా బాషా, S/o షేక్ మునాఫ్, డోర్‌నెం. 46/69 కాగితాలపెంట, కడప.
4. షేక్ సైపుల్లబాషా, S/o షేక్ మునాఫ్, 48 సం॥లు, కాగితాల పెంట, కడప.
5. షేక్ అమీర్‌బాషా, S/o షేక్ మునాఫ్, 44 సం॥లు, 13-171, గరుగువీధి, వేంపల్లె టౌన్, కడప.
6. షేక్ ఖాదర్‌బాషా,S/oషేక్ మునాఫ్, 7/19 తూర్పుపల్లి వీది, చిన్నమండెం మండలం, అన్నమయ్య జిల్లా.

...వాదులు

Vs

డి1. 1. షేక్ అల్లాబకాష్, S/o షేక్ ఇమామ్‌సాబ్, వయస్సు 60 సం॥లు, వ్యాపారం వలన జీవనం, సాకిన్ డోర్‌నెం. 292, జిఎండి రఫి ఇల్లు ఎదురుగా, ముసలబావివీధి, మాసాపేట, రాయచోటి మున్సిపాలిటి, అన్నమయ్య జిల్లా.

...(డి1) 1వ ప్రతివాది

దావా సమను నోటీసు

పై నెంబరు యొక్క దావా వాది మీ మీద దావాను 1వ ప్రతివాది అయిన మీ మీద కూడా దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా వాయిదాగా 29.10.2024వ తేదీన వుంటువున్నది. అందువలన మీరు ఉదయం 10.30 గం॥లకు మీరు గాని, మీ వకీలు ద్వారా గాని సదరు కోర్టుకు హాజరయి ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేనంత మీపరోక్షంగా కేసును తీర్మానించబడును.

ఎస్.ప్రభాకర్ రెడ్డి,
షేక్ అబ్దుల్ రఫ్
వాది పరం న్యాయవాదులు, రాయచోటి.

IN THE COURT OF THE HON'BLE Prl. JUNIOR CIVIL JUDGE AT RAYACHOTY

I.A.No. 992/2023

O.S.No. 372/2023

1. షేక్ అన్వర్ బాషా, S/o షేక్ మునాఫ్, ముస్లిం వయస్సు 54సం॥లు, డోర్‌నెం.8/766-1, వకులపేట, కడప.
2. షేక్ వహీద బేగం, D/o షేక్ మునాఫ్, 52సం॥లు, డోర్‌నెం.11/131, కాగితాలపెంట,కడప.
3. షేక్ నాజిరుల్లా బాషా, S/o షేక్ మునాఫ్, డోర్‌నెం. 46/69 కాగితాలపెంట, కడప.
4. షేక్ సైపుల్లబాషా, S/o షేక్ మునాఫ్, 48 సం॥లు, కాగితాల పెంట, కడప.
5. షేక్ అమీర్‌బాషా, S/o షేక్ మునాఫ్, 44 సం॥లు, 13-171, గరుగువీధి, వేంపల్లె టౌన్, కడప.
6. షేక్ ఖాదర్‌బాషా,S/oషేక్ మునాఫ్, 7/19 తూర్పుపల్లి వీది, చిన్నమండెం మండలం, అన్నమయ్య జిల్లా.

...పిటిషనర్స్ వాదులు

Vs

డి1. 1. షేక్ అల్లాబకాష్, S/o షేక్ ఇమామ్‌సాబ్, వయస్సు 60 సం॥లు, వ్యాపారం వలన జీవనం, సాకిన్ డోర్‌నెం. 292, జిఎండి రఫి ఇల్లు ఎదురుగా, ముసలబావివీధి, మాసాపేట, రాయచోటి మున్సిపాలిటి, అన్నమయ్య జిల్లా.

...(డి1) 1వ రెస్పాండెంట్

నోటీసు

పై నెంబరు యొక్క దావా వాది మీ మీద దావాను 1వ ప్రతివాది అయిన మీ మీద కూడా దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా వాయిదాగా 29.10.2024వ తేదీన వుంటువున్నది. అందువలన మీరు ఉదయం 10.30 గం॥లకు మీరు గాని, మీ వకీలు ద్వారా గాని సదరు కోర్టుకు హాజరయి ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేనంత మీపరోక్షంగా కేసును తీర్మానించబడును.

ఎస్.ప్రభాకర్ రెడ్డి,
షేక్ అబ్దుల్ రఫ్
వాది పరం న్యాయవాదులు, రాయచోటి.

జనవరి నాటికి పనులు పూర్తి చేయాలి

- సిసి రోడ్లకు భూమిపూజలో మంత్రి 'మండిపల్లి'

చిన్నమండెం : సిసి రోడ్డుకు భూమిపూజ చేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లె/చిన్నమండెం

పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా చేపట్టిన సిసి రోడ్ల నిర్మానాలు వచ్చే ఏడాది జనవరిలోగా పూర్తి చేయాలని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం లక్కిరెడ్డిపల్లె మండలంలోని పందిళ్లపల్లె, చిన్నమండెం మండలంలోని బలిసిపల్లి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. చేపట్టిన పనులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **గాలివీడు :** మండలంలో సోమవారం రూ.2.15 లక్షలతో నిర్మించబోయే సిసి రోడ్లక రవాణా యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు వచ్చే సంక్రాంతి పండుగ లోపు పూర్తి చేయాలని పేర్కొన్నానరు. అరవీడు, కసిరెడ్డి గారి పల్లి రూ. 40 లక్షలు, మంగళపల్లికి రూ. 5. 20 లక్షలు, కస్పా హరిజనవాడ రూ. 6 లక్షలు, గోరాన్ చెరువు కుమ్మరపల్లికు రూ. 11. 20 లక్షలు, దాసరివాండ్లపల్లెకు రూ. 8,80 లక్షలు, గాలివీడు, గంగబోయిన, వడ్డేపల్లి రూ.11.20, లక్షలు, పూలకుంటకు రూ. 24 లక్షల వ్యయంతో సిసి రోడ్లు నిర్మించనున్నారని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మండిపల్లి. లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ బి.కె. మహమ్మద్ రియాజ్, హేమ కుమార్‌రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు మందపాటి రవీంద్రబాబు, వెంకటయ్య, ఆనంద్‌బాబు, ఈశ్వరయ్య, మహేష్ బాబు, సురేంద్ర, పాకాల రవి, చెన్నయ్య, సాయినాథ్ రెడ్డి, కొండ్రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పిఆర్‌సిలు, ఎంపిడిఒ జవహర్ బాబు, తహశీల్దార్ భాగ్యలత, అధికారులు , టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని చిన్న ఓరంపాడు పంచాయతీ పరిధిలోని సి.ఒ.కమ్మపల్లిలో రూ.22 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఐదేళ్లలో గ్రామాలలో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, వీధి దీపాలు, మంచినీటి సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి తిరుపాలు, వెంకటేశ్వరరాజు, మండల ఇన్‌ఛార్జి వాసుదేవరెడ్డి, రమేష్ నాయుడు పాల్గొన్నారు. **కలకడ:** మండలంలోని నాయనవారిపల్లి, నాయన వారిపల్లి కొత్తపల్లి, కలకడ, బాటువారిపల్లి పంచాయతీ బిసి కాలనీలలో ఆయా పంచాయతీ సర్పంచ్‌లచే సిసి రోడ్లు ఏర్పాటుకు శంకుస్థాపన చేసినట్లు ఎంపిడిఒ అబ్దుల్ రహీం తెలిపారు. ఆయా కార్యక్రమంలో సర్పంచ్‌లు విశ్వనాథ నాయుడు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** మండలంలోని ఓబనపల్లి-సింగిరివారిపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గడిగోట సుబ్బరాయుడు, తిరుపాలు, కొమ్మ శివ, పంచాయతీ రాజ్ డిఇ బాలనరసింహులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** పెద్దతిప్పసముద్రం, మల్లెల గ్రామ పంచాయతీలో రెండు పనులు, తుమ్మరకుంట గ్రామ పంచాయతీలో 26 పనులు అనగా సిసి రోడ్లు, డ్రెయినేజీ కాలువల పనులను ప్రారంభించారు. రూ.63 లక్షల పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచు శ్రీకాంత్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి మునిరాజు కుమార్, ఉపాధి హామీ ఎపిడి మధుబాబు, ఎంపిడిఒ మోగానంద, మండల ఇంజినీరు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఎపిఒ తిరుపాల్, ప్రజలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **పీలేరు:** మండలంలో పల్లె పండుగ కార్యక్రమాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం పీలేరు మండలంలోని మేళ్లచెరువు, గూడరేవుపల్లి, జాండ్ల, గ్రామ పంచాయతీల్లో వీటిని నిర్వహించారు. మేళ్లచెరువులో రూ.6 లక్షలు, జాండ్ల, గూడరేవుపల్లి పంచాయతీల పరిధిలో రూ.5 లక్షలు వంతున సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఎంపిడిఒ జి.శివకుమార్ పంచాయతీ రాజ్ డిఇఇ మధుసూదన్, ఉపాధి హామీ ఎపిడి నందకుమార్‌రెడ్డి, ఎపిఒ మహేష్, ఇఒపిఆర్ డి.హనీఫ్, సిబ్బంది, సచివాలయాల ఉద్యోగులు, పంచాయతీరాజ్ ఏఈ, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఉపాధి కూలీలు, మహిళా సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

పుల్లంపేట : సిసి రోడ్డుకు భూమిపూజ హాజరైన ఎమ్మెల్యే శ్రీధర్, ముక్కా

'వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి'

నిమ్మనపల్లె : బహుదా ప్రాజెక్టును పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయన్న విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు కలెక్టర్ శ్రీధర్ అధికారులను అప్రమత్తం చేశారని తహశీల్దార్ ధనుంజయులు తెలిపారు. సోమవారం ఆయన మండలంలోని బహుదా ప్రాజెక్టును ఇరిగేషన్ ఎఇ శ్రీహరిరెడ్డి, రెవెన్యూ అధికారి రాంప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టులోని నీటిమట్టాన్ని తెలుసుకొని, ప్రాజెక్టు వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15, 16వ తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండలంలో రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, పోలీసు యంత్రాంగం, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు మండలంలో వారికి కేటాయించిన చెరువులను ముందస్తుగా పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా చెరువులు కట్టలు తెగే అవకాశం ఉంటే సమాచారం అందించాలని సూచించారు. తహశీల్దార్ కార్యాలయంలో మూడు రోజులపాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాల కారణంగా అత్యవసర సేవలు అవసరమైన వారు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇదివరకే గ్రామాలలో ప్రజలను అప్రమత్తం చేసామన్నారు. అధిక వర్షాలు కురిస్తే అందుకు తగ్గ సహాయక చర్యలు చేపట్టడానికి యంత్రాంగాన్ని సిద్ధం చేసినట్లు వివరించారు. **పుల్లంపేట :**మండల పరిధిలో నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ అరవింద్ కిషోర్ తెలిపారు. బోటుమీదపల్లి పంచాయతీలోని పుల్లంగేరును పరిశీలించి మండల ప్రజలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సుశీల్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **పీలేరు:** తుపాను వల్ల బుధ, గురువారాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీలేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడుతూ ప్రజలు భారీవర్షాలతో పొంగిపొర్లే వాగులు, వంకలు, కల్వర్టులు, మ్యాన్ హోల్స్‌కు దూరంగా ఉండాలన్నారు. వర్షం కురిసే సమయంలో ఒరిగిన విద్యుత్ స్తంభాలు, తీగలు, చెట్లు, హోర్డింగులు కింద ఉండకుడదని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. గ్రామ పంచాయతీలో ప్రాణ, పశు, ఆస్తి, పంట నష్టాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మండల స్థాయి అధికారులు, పీలేరు గ్రామ పంచాయతీ కార్యదర్శిని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు విక్టరీ వెంకటరమణారెడ్డి, అత్తార్ కాలేషా, పరమేష్, అబిద్, వెంకటరమణ, సాంబశివారెడ్డి, సచిన్, నాగభూషణం పాల్గొన్నారు.

పుల్లంపేట : పుల్లంగేరును పరిశీలిస్తున్న తహశీల్దార్, ఆర్ఐ

ఇవిఎంలైతే 2029లో పోటీ చేయను : 'రాచమల్లు'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

2029 ఎన్నికల్లో ఇవిఎంలే వినియోగిస్తే తాను పోటీ చేయనని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. గడచిన సార్వత్రిక ఎన్నికల్లో ఇవిఎంలు గెలిచి ప్రజాతీర్పు ఓడిపోయిందని.. ప్రజల విశ్వాసాన్ని, నమ్మకాన్ని నిలబెట్టేది బ్యాలెట్ పేపరేనని తెలిపారు. వైసిపి నాయకుడు పోరెడ్డి నరసింహారెడ్డి ఇంట్లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆనాడు ప్రజాస్వామ్యాన్ని ప్రజలు నిర్ణయించే వారని, కానీ నేడు ఇవిఎం యంత్రాలు నిర్ణయిస్తున్నాయని తెలిపారు. స్వార్ధ పూరిత రాజకీయ శక్తులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయన్నారు. నాలుగు నెలల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల ప్రక్రియ ముగిసిన అరగంటకే ప్రజలు ముక్తకంఠంతో ఈ తీర్పు తామిచ్చింది కాదని ఇవిఎంలదేనని ఆరోపించారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో మాట్లాడిందే నిజమన్నారు. దీనిపై ప్రజలకున్న సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ఈ పని కేంద్ర ఎన్నికల సంఘం చేయాలని ఆయన సూచించారు. అయితే కేంద్ర ఎన్నికల సంఘం బిజెపి గుప్పిట్లో కీలుబొమ్మగా తయారైందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బతికించాల్సిన బాధ్యత సుప్రీం కోర్టుదేనన్నారు. ఇవిఎంల ద్వారానే మళ్లీ ఎన్నికలకు పోతాం అని మొండికేస్తే ఎన్నికలు జరపడమే అనవసరమన్నారు. 18దేశాలు మాత్రమే ఇవిఎంల ద్వారా ఎన్నికలు జరుపుతున్నాయని పేర్కొన్నారు. బ్యాలెట్‌పేపర్ ద్వారానే ఎన్నికలు జరపాలని, అప్పుడే స్వచ్ఛమైన ప్రజాతీర్పు వెల్లడవు తుందన్నారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

జాతీయ స్థాయి పోటీలకు 'విశ్వజ్యోతి' విద్యార్థి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్ : ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు బిహార్ రాష్ట్రంలో జరగనున్న జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు విశ్వజ్యోతి స్కూల్ విద్యార్థి ఎంపిక అవడం పట్ల ఆ పాఠశాల కరస్పాండెంట్ మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక పాఠశాలలో ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల కారం వరుణ్ టార్గెట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు పరిమళ, పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ కనబరచుటకు అవసరమైన అన్ని క్రీడా పరికరాలు, సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసు కుంటూ మరెన్నో ఉన్నత శిఖరాలు అధి రోహించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీని వాసులురెడ్డి, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యా యులు సంజీవ్, షాహినా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ ఎంట్రీ ఫీజు దోపిడీని అరికట్టాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్) : ఎగ్జిబిషన్ ఎంట్రీ ఫీజును అధిక మొత్తంలో రాబడుతూ దోపిడీ చేస్తున్న వారిని అరికట్టాలని, అక్ర మంగా వసూలు చేసిన డబ్బును తిరిగి ప్రభుత్వం స్వాధీనం పరుచుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం డేవిడ్‌రాజ్ కోరారు. ఆ మేరకు సోమవారం ఆయన కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌లో ఎంట్రీ ఫీజు పేరుతో నియమ నిబంధనలకు విరుద్ధంగా గెజిట్లో రూ.25 వసూలు చేయాల్సి ఉండగా రూ.100 వసూలు చేసి ప్రజలను దోచుకుంటున్నారన్నారు. దీన్ని అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. దసరా ముందు రోజు, తర్వాత రోజు అధిక మొత్తంలో వసూలు చేసిన డబ్బును తిరిగి రాబట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించలేదన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు, మున్సిపల్ కమిషనర్‌పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

అనాథ ఆశ్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

అనాథాశ్రమం ప్రారంభం

ప్రజాశక్తి - రాయచోటి

పట్టణంలోని తిరుపతి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అనాథాశ్రమాన్ని సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్చన స్కూల్ అధినేత మదన్మోహన్ రెడ్డి ఎంతోమంది అనాథలకు ఆశ్రయాన్ని కల్పిస్తూ ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. మదన్మోహన్ రెడ్డి భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఇప్పుడే పంట కోతలు చేయొద్దు : ఎఒ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈ నెల 14 నుంచి 17 వరకు తుపాన్ నేపథ్యంలో రైతులెవ్వరు పంట కోతలు చేయవద్దని మండల వ్యవసాయ అధికారిని రాజకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అధిక తేమ వల్లపంట దెబ్బతినే అవకాశం ఉన్నందున కోత కార్యక్రమాలు చేయవద్దని సూచించారు. పొలంలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తడిచిన పంటకు వర్షం ఆగిన తర్వాత ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయడం ద్వారా దెబ్బకుండా కాపాడువచ్చునని తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న రైతు కేంద్రాలలో సిబ్బంది అందుబాటులో ఉండి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. **చిన్నమండెం :** మండల పరిధిలోని వరి, వేరుశనగను సాగు చేసిన రైతులందరూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంను దృష్టిలో పెట్టుకుని పంట కోతను 18వ తేదీ వరకు చేపట్టరాదని వ్యవసాయాధికారి గీత పేర్కొన్నారు. వరి సాగు రైతులు మడులలో నీరు నిల్వ ఉండకుండా కాలువల ద్వారా మురుగు నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అల్పపీడనం వలన బుధ, గురు వారాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందువలన రైతులు తగు జాగ్రత్తలు తీసుకొవాలని కోరారు.

రూ.పది నాణేలు చెల్లుబాటు అవుతాయి

ప్రజాశక్తి - పుల్లంపేట

మార్కెట్లో రూ.పది నాణేలు చెల్లుబాటు అవుతాయని, అపోహాలో నమ్మవద్దని మండల ప్రజలకు కెనరా బ్యాంక్ మేనేజర్ నవీన్ రాజు తెలియజేశారు. సోమవారం బ్యాంకులో ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.పది నాణెం చెల్లదనే అపోహ చాలా బలంగా ఉందని అలాంటి అపోహనే నమ్మవద్దని పేర్కొన్నారు. కూరగాయల వ్యాపారులు, చిన్న చిన్న హోటళ్లు, కిరాణా దుకాణదారులు రూ.పది నాణెం చల్లదని చల్లదనే అపోహ అనుమానాలు పెట్టుకోవద్దని సూచించారు. ప్రజల్లో రూ.పది నాణెం చల్లదన్న అపోహ తొలగించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.పది నాణేలు చెల్లుతాయని ఆదేశాలు జారీ చేసిందన్నారు. కార్యక్రమంలో రీజినల్ అధికారి శివజ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

వికసిత భారత్‌లో ఆకలి కేకలు! : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

కేంద్రంలోని బిజెపి పాలనలో ప్రధాని మోడీ ఓ వైపు వికసిత భారత్ అంటుంటే.. మరోవైపు దేశంలో ఆకలి కేకలు వినిపించడం దురదృష్టకరమని పిసిసి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024 ఎడాదిలో ప్రపంచ ఆకలి సూచీలోని 127 దేశాలలో భారత్ స్థానం 105గా నిలవడం శోచనీ యమన్నారు. సీరియస్ కేటగిరిలో 45 దేశాలుంటే అందులో భారత్ ఒకటన్నారు. పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక మనకంటే మెరుగైన స్థానంలో ఉన్నాయని తెలిపారు. దేశంలో 13.7 శాతం మంది పోషకాహార లోపంతో ఉన్నట్లు చెప్పారు. ఇది దేశానికి సిగ్గు చేటని విమర్శించారు. విజయ దశమి సందర్భంగా కర్నూలు జిల్లాలోని హోలిగుండ మండలం దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి ఊరేగింపు సందర్భంగా కర్రల సమరం జరగడం ఆటవిక చర్యగా ఆయన పేర్కొన్నారు. ఎఎస్‌పితోపాటు 800 మంది పోలీసుల సమక్షంలో ఈ ఆటవిక క్రీడ జరగడం గర్హనీయమని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లోనైనా ఈ అనాగరికం, ఆటవిక, అమానుష కార్యక్రమానికి ముగింపు పలికి ప్రశాంత వాతావరణంలో ఆధ్యాత్మిక శోభతో మాల మల్లేశ్వర స్వామి ఊరేగింపు జరిగేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని తులసిరెడ్డి కోరారు. బుడ్డ శనగ విత్తనాల కొరతను నివారించాలని కోరారు. రాష్ట్రంలో ప్రత్యేకించి రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో రబీలో బుడ్డ శనగ ప్రధానమైన పంట అన్నారు. పాత బకాయిలు ప్రభుత్వం చెల్లిస్తేనే ఈ రబీకి బుడ్డ శనగ విత్తనాలను సేకరించి సరఫరా చేస్తామని సరఫరాదారులు చెప్పడం ప్రభుత్వ పాలన విఫలమనే దానికి నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే విత్తన సరఫరాదారులకు పాత బకాయిలు చెల్లించి రైతులకు ఇబ్బం దులు లేకుండా రబీలో బుడ్డ శనగ విత్తనాల కొరత లేకుండా చూడాలని తులసిరెడ్డి కోరారు.

జిల్లా స్థాయికి ఎంపికైన ఐడిపిఎస్ విద్యార్థి

ప్రజాశక్తి - చాపాడు

ప్రొద్దుటూరు జార్జిక్లబ్ ఆధ్వర్యంలో నిర్వ హించిన అండర్-14 స్థాయి బ్యాడ్మింటన్ పోటీలో చాపాడు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 7వ తరగతి విద్యార్థి బి.హర్షిత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఆ మేరకు పాఠశాల చైర్మన్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి మాట్లాడుతూ పాఠ శాలలో వివిధ రకాల క్రీడలకు అత్యంత ప్రాధాన్య తనిస్తామని, పిల్లలను వారు ఎంచుకున్న క్రీడలో నిష్ణాతులుగా తయారు చేసేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్లవేళలా కృషి చేస్తారని తెలిపారు. ఐడిపిఎస్ నుండి జిల్లా స్థాయికి ఎంపిక కావడం ఎంతో సంతోషమన్నారు. జరగబోయే జిల్లా స్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆయన ఆకాంక్షించారు.

అభివృద్ధి పనులను ఆపలేరు : 'ఆది'

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

అభివృద్ధి పనులు ఆపాలని ప్రయత్నిస్తే అది కుదరదని ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం చైర్మన్ వేల్పుల శివమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో అందరూ సమానమే.. పార్టీలతో పనిలేదని తెలిపారు. అందరి అజెండా నగర పంచాయతీ అభివృద్ధే లక్ష్యమన్నారు. ప్రభుత్వ నిర్ణయాలకు అనుగుణంగా ముందుకు వెళతామన్నారు. గతంలో నిజాయితీగా అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాకుండా ఉంటే వాటిని విచారించి బిల్లులు చేయాలని కమిషనర్‌కు సూచించారు. మూడు రోజులు పాటు వర్షాలు ఉన్నాయని, అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. శానిటేషన్ పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. పట్టణంలో ఖాళీ స్థలంలో ఉన్న కంపచెట్లను తొలగించేలా నోటీసులు ఇవ్వాలని సూచించారు. సక్రమంగా విధులకు హాజరు కాకపోతే తొలగింపు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైసిపి కౌన్సిలర్ పోచిరెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ సమస్యలను వివరించారు. సమావేశంలో కమిషనర్ వెంకటరమణారెడ్డి, డిఇ సురేంద్ర, తహశీల్దార్ శ్రీనివాసులురెడ్డి, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఎడి, సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి